క్లుప్తంగా

రైతుల సంక్షేమమే ధ్యేయం

రఘునాథపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం సొసైటీ కార్యాలయం వద్ద రైతుల పండుగ–మన పండుగ, తెలంగాణ పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రుణమాఫీ, సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎండీ అబ్బాస్, సొసైటీ డైరెక్టర్లు గొట్టం కరుణాకర్ రెడ్డి, మనోహర్, శ్రీను, ఎండీ షబ్బీర్, కుమార్, రాజ్‌కుమార్, రామాంజనేయులు, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

సహకార రైతు ఉత్సవాలు

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు పంట రుణమాఫీ, ఉచిత కరెంటు, సన్నాలకు బోనస్ వంటి రాయితీ పథకాలపై సహకార సంఘం ఎదుట రైతు ఉత్సవాల పేరిట శుక్రవారం అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ సీఈఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.

యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణకు జనగామ భక్తులు



జనగామ: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో స్వామివారి స్వాతి నక్షత్రం పురస్కరించుకుని శుక్రవారం జరిగిన గిరిప్రదక్షిణకు జిల్లా నుంచి వందలాది మంది భక్తులు తరలి వెళ్లారు. ప్రదక్షిణ అనంతరం మెట్ల మార్గాన కొండపైకి వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. భక్తులు ధర్మపురి శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, దొంతుల అజయ్, పెండెం నగేష్, ఆలేటి సిద్దిరాములు, బండ వేణు, కొత్తపల్లి మనోజ్, నవీన్‌కుమార్, చెంచారపు బుచ్చిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, పెండెం జ్ఞానేశ్వర్, పాండు, కర్ణాకర్, సురిగెల బిక్షపతి, రాజాసంపత్‌గౌడ్, గిరబోయిన బాలసిద్దులు, దొంతుల ప్రవీణ్, బండారి ప్రవీణ్, పరకాల శ్రీని వాస్, దినేష్, తడకమల్ల నర్సింహారావు, బిజ్జాల శ్రీకాంత్, రఘు ఠాకూర్, దొంతుల రాజు, తదితరులు గిరిప్రదక్షిణ చేసి స్వామిని దర్శించుకున్నారు.

బూత్ అధ్యక్షులే పార్టీకి పునాదులు

నర్మెట: బూత్ అధ్యక్షులే పార్టీకి పునాదులని బీజేపీ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు అన్నారు. మండల కన్వీనర్ సాక్యం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వెల్దండలో బూత్ కమిటీల నూతన అధ్యక్షులను నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా గోరంతల వెంకటేష్, నీల శ్రీకాంత్, గూటం హరిబాబులను అధ్యక్షులుగా నియమించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు మంద శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు శాతెల్లి రాజు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, చెవుల రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు అవినాష్, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా సదస్సుకు తరలిరావాలి

రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్‌లో శనివారం నిర్వహించే కల్లు గీత కార్మిక సంఘం 69వ జిల్లా వార్షిక సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గౌడ కులస్తులు తరలి రావాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు, మండల అధ్యక్ష, కార్యదర్శులు బాల్నె రాజయ్యగౌడ్, బుర్ర లక్ష్మీనారాయణగౌడ్, కుర్ర రాజుగౌడ్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. గీత కార్మికులందరికి ద్విచక్రవాహనాలు, సేఫ్టీ మోకులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం నిర్వహించే జిల్లా సదస్సుకు కల్లు గీత కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

జఫర్‌గఢ్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏఎస్సై రాజమౌళి అన్నారు. హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజమౌళి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు కవిత, వసంత, వెంకటస్వామి, జితేందర్ పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుల బైండోవర్

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన తొమ్మిది మంది గుడుంబా విక్రయదారులను శుక్రవారం తహసీల్దార్ కోల చంద్రమోహన్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజు ఎస్సై పద్మ తెలిపారు. బైండోవర్ అయిన గుడుంబా విక్రయదారులు మళ్లీ గుడుంబా విక్రయాలకు పాల్పడితే రూ.లక్ష జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని తహసీల్దార్ హెచ్చరించారు.

టవర్ ఉన్నా.. సేవలు నిల్

- అందని బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్
- పట్టించుకోని అధికారులు

చిల్పూరు: ప్రస్తుతం ప్రతీ ఒక్క సెల్‌ఫోన్ వినియోగదారుడు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ అధికారులు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో వినియోగదారులు ఆసక్తి చూపడం లేదు. మండలంలోని మల్కాపూర్ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఉన్నా 4జీ సేవలు అందక పోవడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో 1978లో బీఎస్ఎన్ఎల్ టెలీఫోన్ భవన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఎంతో మంది బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఉండేవారు. తదనంతరం సేవల్లో అంతరాయం ఏర్పడుతుండటంతో వివిధ నెట్‌వర్క్‌ల్లోకి మారిపోయారు. ప్రస్తుతం అన్నింటికంటే రీచార్జ్‌లు తక్కువ ఉండడంతో తిరిగి చాలా మంది బీఎస్ఎన్ఎల్‌లోకి వచ్చారు. అయినా సేవలు మాత్రం అంతంత మాత్రమే ఉన్నాయని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 4జీ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని మొబైల్ యూజర్లు కోరుతున్నారు.



మల్కాపూర్ గ్రామంలోని సెల్ టవర్

రైతులకు సమగ్ర సస్యరక్షణ కిట్ల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మండలంలోని మీదికొండ గ్రామంలో రైతు క్షేత్ర పాఠశాలలో భాగంగా రైతులకు సమగ్ర సస్యరక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి మాట్లాడారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఉదయ్‌శంకర్, హొన్నప్పగౌడ్, ఏఓ చంద్రన్‌కుమార్, ఆదర్శరైతు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధే లక్ష్యం

కొడకండ్ల: మార్కెట్‌లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మార్కెట్‌యార్డులో నిర్వహించిన తొలి పాలకవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్కెట్ అభివృద్ధి కోసం మూడు అంశాలపై చర్చించి తీర్మానం చేసినట్లు తెలిపారు. రైతన్న పండుగ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి రైతులను చైర్మన్ సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఈరెంటి సాయికృష్ణ, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామి స్టేషన్‌ఘన్‌పూర్

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే స్టేషన్ ఘన్‌పూర్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దేలా శాయశక్తులా కృషి చేస్తున్నామని, అందరూ సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో నిర్మాణం చేపట్టనున్న వంద పడకల ఆస్పత్రికి సంబంధించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఘన్‌పూర్‌లో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న సమీకృత డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాల సముదాయ నిర్మాణ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా అభివృద్ధి పనులపై అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆర్డీఓ డీఎస్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా పనులకు సంబంధించి ముందుగా సంబంధిత శాఖల అధికారులు తమ నివేదికలను సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పలు అంశాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారన్నారు. ప్రతిపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని, అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ అతిత్వరలో స్టేషన్‌ఘన్‌పూర్ రూపురేఖలు మారనున్నాయని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి విద్య, వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ రిజ్వాన్‌బాషా అన్నారు. అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీపీఓ స్వరూపరాణి, విద్యుత్‌శాఖ ఎస్ఈ వేణుమాధవ్, డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, డాక్టర్ రవీందర్‌గౌడ్, డాక్టర్ వీరాంజనేయులు, డాక్టర్ సంధ్య, డాక్టర్ అజయ్‌కుమార్, ఆర్అండ్‌బీ, సోషల్‌వెల్ఫేర్, ఎలక్ట్రిసిటీ, పీఆర్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పోటీ ప్రపంచంలో గణితానికి ప్రథమ స్థానం

- ఎంఈఓ విష్ణుమూర్తి

లింగాలఘణపురం: నేటి పోటీ ప్రపంచంలో గణిత శాస్త్రానికి ప్రథమ స్థానం ఉందని, విద్యార్థులు గణితం పట్ల ఎక్కువ ఆసక్తి కలిగి ఉండాలని ఎంఈఓ విష్ణుమూర్తి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. టీఎంఎఫ్ మండల శాఖ పరశురాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం మల్లికార్జున్, టీఎంఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

అభినందనీయం

చిల్పూరు: టాలెంట్‌టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని ఎంపీడీఓ బర్మావత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎంఎఫ్ మండల లెవల్ గణిత టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సంపత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. ఎంఈఓ దాసరి గోవర్దన్, హెచ్‌ఎంలు వినయ్‌కుమార్, సముద్రాల శ్రీదేవి, వెంకటేశ్వర్లు, టీఎంఎఫ్ స్టేట్ కమిటీ మెంబర్ శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

లెక్కలతో చక్కటి జీవితం

దేవరుప్పుల: లెక్కలతో చక్కటి జీవితం లభిస్తుందని ఎంఈఓ కళావతి సూచించారు. శుక్రవారం మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌కు 11 ఉన్నత పాఠశాల విద్యార్థులు 36 మంది పాల్గొని తమ ప్రతిభ కనబర్చారు. హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, టీఎంఎఫ్ మండల అధ్యక్షుడు బెహరా రవికాంత్, కోశాధికారి మంగు ప్రవీణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫౌండేషన్ కోఆర్డినేటర్ పల్లె రాజిరెడ్డి, టీఎంఎఫ్ అధ్యక్షుడు యల్లంబట్ల విజయ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కాగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. నవీన్‌రెడ్డి, రామమూర్తి, వసంత, కృష్ణమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేవరుప్పుల: బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

తరిగొప్పులలో..

తరిగొప్పుల: తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలబాలికల పాఠశాలలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ టెస్ట్‌లో మండల పరిధిలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ నెల్లుట్ల జానకి తెలిపారు. కార్యక్రమంలో బానోత్ రవీందర్, ఫోరం జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: గణితంపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని మండల విద్యాధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాలలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్‌కు ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం విజేతలకు ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ నరేందర్ చేతుల మీదుగా మెమొంటోలను అందించారు. ఫోరం మండల అధ్యక్షులు విష్ణుకుమార్, అకాడమీ ప్రతినిధి గొట్టె కనుకయ్య, టీచర్లు పాల్గొన్నారు.

గణితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

పాలకుర్తి టౌన్: పోటీ పరీక్షల్లో గణితానికి అధిక ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు గణితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, హెచ్‌ఎం పాయం శోభరాణి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. ఫోరం అధ్యక్షుడు ఓరుగంటి రమేశ్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ రూరల్: మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని శామీర్‌పేట మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, వంటశాల, తరగతి గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ సంపత్ కుమార్, రెసిడెన్షియల్ స్కూల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలను, మండల విద్యావనరుల కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఈఓ కొమురయ్య, హెచ్‌ఎం సంపత్, విద్యాశాఖ ఏపీఓ శ్రీధర్, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

పాలకుర్తి టౌన్: పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. కూరగాలయు, స్టోర్ రూం, రికార్డులను. వంటలను పరిశీలించి, బాలికల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల మెను ప్రాకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప, ఏఎంసీ చైర్‌పర్సన్ లావుడ్యా మంజుల తదితరులు ఉన్నారు.



జనగామ రూరల్: శామీర్‌పేటలోని మైనార్టీ స్కూల్‌లో వంటలను పరిశీలిస్తున్న పింకేష్‌కుమార్

కస్తూర్బా, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో వంటకాల తనిఖీ

జఫర్‌గఢ్: మండలంలోని కస్తూర్బా, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో వంటకాలను మండల ప్రత్యేక అధికారి రాధాకిషన్, ఎంపీడీఓ సుమన్, తహసీల్దార్ శంకరయ్య తమ సిబ్బందితో కలిసి తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వరలక్ష్మి, స్వప్నతోపాటు టీచర్లు పాల్గొన్నారు.

విమర్శలు రావొద్దు

చిల్పూరు: మధ్యాహ్న భోజనం, మెనూ తదితర విషయాల్లో విద్యార్థుల నుంచి ఎలాంటి విమర్శలు వచ్చినా నిర్వాహకులపై చర్యలు తప్పవని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేకాధికారి మాధవీలత, ఎంఈఓ దాసరి గోవర్దన్ అన్నారు. శుక్రవారం వారు చిల్పూరు పాఠశాలలో వంటశాలను పరిశీలించారు. అనంతరం రాజవరంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెం ఉన్నత పాఠశాలలో ఎంఈఓ విష్ణుమూర్తి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వంటలు చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. హెచ్‌ఎం యాదగిరి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ రమేశ్



పాలకుర్తిటౌన్: విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నాణ్యమైన భోజనం అందించాలి

నర్మెట: విద్యార్థినులకు శుభ్రమైన నాణ్యత కలిగిన భోజనం అందించాలని ఎంపీడీఓ బి.అరవింద్ చౌదరి అన్నారు. మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని వసతులపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని ప్రత్యేక అధికారి రజితకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వంటల్లో శుభ్రత పాటించాలి

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న వంటలను వండే వారు శుభ్రతను పాటించాలని ఎంపీడీఓ మల్లికార్జున్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాన్న భోజనాన్ని, అలాగే వంట సరుకులను, కోడిగుడ్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

'దీక్షా దివస్'కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



సాక్షి నెట్‌వర్క్: తెలంగాణ సాధనకర్త కేసీఆర్ దీక్షా దివస్ సందర్భంగా జిల్లా కేంద్రంలో తలపెట్టిన కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. శుక్రవారం పలు గ్రామాల నుంచి బైక్ ర్యాలీని నాయకులు ప్రారంభించారు. ఏడాది కాంగ్రెస్ ప్రజాపాలనలో పల్లెల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. హంగులు, ఆర్భాటాలు తప్ప ఆచరణలో ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. ఆయా మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రతిపక్షాలు పసలేని విమర్శలు మానుకోవాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: పదేళ్లు అధికారంలో ఉండి ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై, ధాన్యం కొనుగోళ్లపై పసలేని విమర్శలు మానుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషాతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌కు ధాన్యం తీసుకువచ్చిన రైతు పులి సత్యనారాయణతో మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో పంట వేశావు, ఎన్ని బస్తాల ధాన్యం తీసుకువచ్చావు తదితర వివరాలను తెలుసుకున్నారు. అందుకు రైతు స్పందిస్తూ నాలుగు ఎకరాల్లో వరిపంట సాగుచేశానని, 200 బస్తాల ధాన్యం తీసుకువచ్చానని, సెంటర్‌లో సరైన మద్దతు ధర లభిస్తుందని సానుకూలంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని, కొందరు నాయకులు బోనస్ బోగస్ అంటూ మాట్లాడటం సరికాదన్నారు. విమర్శలు చేసేవారు స్టేషన్ ఘన్‌పూర్‌కు, జనగామకు రావాలని సవాల్ చేశారు. కార్యక్రమంలో డీపీఓ స్వరూపరాణి, ఆర్డీఓ వెంకన్న, నాయకులు సీహెచ్.నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, దుంపల పద్మారెడ్డి, నీల గట్టయ్య, నీల సోమన్న, సత్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం

ప్రజాపాలన విజయోత్సవాలపై కళాజాతా

దేవరుప్పుల/చిల్పూరు: రాష్ట్రంలో ప్రజాపాలన ద్వారా చేపట్టిన ప్రభుత్వం సంక్షేమ పథకాలపై కళాజాతా బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం దేవరుప్పుల, చిల్పూరు మండలాల్లోని పలు గ్రామాల్లో కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి డీపీఆర్వో పల్లవి పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వ అమలుపరుస్తున్న అభయహస్త ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామ ప్రజలకు తమ ఆటపాటల ప్రదర్శనలతో చైతన్యం చేశారు. అయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల అధ్యక్షుడు గట్టుగల్ల సంజీవ, టీమ్ లీడర్ పిన్నింటి రత్నం, గణేష్, కనుకరాజు, పద్మ, రంజాన్, చామంతి, మమత, సాంబయ్య, బాలయ్య, శ్రీనివాసులు, సంపత్‌కుమార్, చిరంజీవి, ఎడవెల్లి విజయ, శంకర్, రవిల తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అభాగ్యులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా అభాగ్యులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆమె అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లా శ్రీ రామ్ , రామరాజపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

జనగామ రూరల్: మండలంలోని చౌడారం మోడల్ స్కూల్ విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా శుక్రవారం క్షేత్ర పర్యటన చేపట్టారు. పట్టణంలోని స్థానిక పంజాబ్ నేషనల్ బ్యాంకును విద్యార్థులు సందర్శించగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న బ్యాంకు రుణాలు తదితర అంశాలపై బ్యాంక్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ క్షేత్ర పర్యటనతో విద్యార్థుల్లో విషయపరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. ఉపాధ్యాయులు చెరుకూరి రాములు, జనార్ధన్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

రఘునాథపల్లి: మృతి చెందిన సహచర ఆదర్శరైతు కుటుంబానికి పూర్వ ఆదర్శ రైతులు చేయూత అందించారు. మండలంలోని ఫతేషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు యామంకి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో శుక్రవారం ఆదర్శరైతులు ఫతేషాపూర్ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారు జమ చేసిన రూ.10 వేలు బాధిత కుటుంబానికి అందించి ఔదార్యం చాటారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. సుల్తాన్ శ్రీనివాస్‌రెడ్డి, కేమిడి వీరయ్య, శాతరాసి శ్రీనివాస్, మంతపురి యాదగిరి, దొరగొల్ల గట్టయ్య, ఎండి యాకుబ్ తదిరులు ఉన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: కొన్నె గ్రామంలో ముచ్చెంతల సత్తమ్మ మృతి చెందింది. కాగా బాధిత కుటుంబాన్ని సామాజిక సేవా కర్త కోడూరి శివకుమార్‌గౌడ్ పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు.

నారాయణ విద్యార్థుల ప్రతిభ

జనగామ రూరల్: నారాయణ ప్రీమియర్ లీగ్‌లో జనగామ నారాయణ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి శుక్రవారం తెలిపారు. వరంగల్‌లో జోనల్ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రో బాల్, చెస్ పోటీల్లో జనగామ బ్రాంచ్ ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుందని చెప్పారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. డీజీఎం రిజ్వానా కోఆర్డినేటర్లు సాయి కృష్ణ ,శ్యామల, శిరీష, ప్రిన్సిపాల్స్ ఫర్హానా, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణం

రఘునాథపల్లి: రఘునాథపల్లి స్టేషన్ సమీపంలోని కాశీవిశ్వనాథస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని

సంక్షిప్త సమాచారం

పురస్కరించుకుని శుక్రవారం కాశీవిశ్వేశ్వరస్వామి–అన్నపూర్ణమ్మదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు నందిగామ పురుషోత్తమ శర్మ మంత్రోచ్చరణాలతో కాశీవిశ్వేశ్వరాస్వామి తరపున ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, కాశి అన్నపూర్ణమ్మదేవి తరపున వెంకటేశ్వర ఫర్టిలైజర్ యజమాని దుద్దెల రాజేందర్ వ్యవహరించి కల్యాణ తంతు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, ఆర్యవైశ్య మహాసభ జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్, జిల్లా కోశాధికారి గందె లిరిల్‌కుమార్, జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి'

రఘునాథపల్లి: మంద కృష్ణమాదిగపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ముత్తినేని వీరయ్య వెంటనే ఉపసంహరించుకోవాలని విహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న కృష్ణమాదిగపై వాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కృష్ణమాదిగను పొగిడి అధికారంలోకి రాగానే అహంకారపూరితంగా మాట్లాడటమా ..? ఖబర్దార్ వీరయ్య అంటూ ఆయన హెచ్చరించారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

నర్మెట: జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో స్థానిక ఆదర్శపాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ పుష్పకుమారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అన్నిరంగాల్లో విద్యార్థులు రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా విజేతలను ఉపాధ్యాయులు, సిబ్బంది సైన్స్ ఉపాధ్యాయులు సురేష్ బాబు, జ్యోత్స్న అభినందించారు.

అకట్టుకున్న శివుడి ఆకృతి



పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం ముగ్గుతో శివుడి అకృతిని వేసి భక్తురాలు భక్తి భావం చాటుకుంది. కార్తీక మాసంలో భాగంగా సోమేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా కేంద్రానికి చెందిన భక్తురాలు పెద్ది కుసుమ ఆలయంలో మహా మండపంలో నాలుగు గంటలు శ్రమించి ముగ్గుతో శివుడి చిత్రాని రంగులతో తీర్చిద్దింది. ఆమె వేసిన చిత్రాన్ని ఆలయానికి వచ్చిన భక్తులు అసక్తిగా తిలకించారు.

కాపర్‌వైర్ చోరీ

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్‌లో రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కాపర్‌వైర్ దొంగించినట్లు రైతులు తోటకూరి బాలయ్య, వల్లాల రాజు, గంగుల బాలరాజు, ఐలేన్న యాదయ్యతో పాలు పలువురు రైతులు తెలిపారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లలో వైర్‌ను దొంగిలించిన విషయంపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్‌కు ఆహ్వానం

రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలో డిసెంబర్ 6న చేపట్టనున్న టీఎన్‌జీఓ యూనియన్ జిల్లా కార్యాలయం భవన శంకుస్థాపనకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబులను శుక్రవారం ఆ సంఘం నాయకులు ఆహ్వానించారు. కడియం, రాంబాబులను వేర్వేరుగా కలిసి శంకుస్థాపన ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఖాజాషరీఫ్, శ్రీనివాస్, ఎండీ ఆఫిజ్ ఉన్నారు.

ఉపాధి పథకంతో గ్రామాల అభివృద్ధి

జఫర్‌గఢ్: ఉపాధి పథకం కూలీలకు ఉపాధినివ్వడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతోందని మండల ప్రత్యేక అధికారి రాధాకిషన్ అన్నారు. మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామసభను జీపీ కార్యదర్శి రాజేశ్వర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకిషన్ ఎంపీడీఓ సుమన్‌తో కలిసి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో కొత్త పనులు చేపట్టేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభల ద్వారా పనులను గుర్తించడంతోపాటు తీర్మానాలను చేయడం జరుగుతుందన్నారు. ఏపీఓ రాజకరుణ, టెక్నికల్ అసిస్టెంట్ ఎం రాణి, ఫీల్డ్‌అసిస్టెంట్ రమేష్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.